www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 43 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 6,బుధవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 43 | Rangareddy | Editor : Yela Purushotham | 6,wednesday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి
## మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్



**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సత్యనారాయణ గౌడ్**

**పెద్ద షాపూర్ నేతలతో కలిసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సత్యనారాయణ గౌడ్**

ద

రాజేంద్రనగర్, మే 5 (నగరనిజం ప్రతినిధి): రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దేవుడి ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో ఓటమి ఎరుగని నాయకుడిగా ప్రకాష్ గౌడ్ ఎదిగారని ఆయన కొనియాడారు. మంగళవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ నందు ముదిరాజ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జిల్లా అంబికా శ్రీనివాస్, కిషోర్ గౌడ్, కొమ్మగళ్ళ ఆనంద్, చంద్రకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు జిల్లా జగదీష్ ముదిరాజ్, ఉదయ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బో్ౖర శేఖర్, బొద్దం కపిల్ దేవ్, కుక్కల యాదయ్య, ఎలుగని వెంకటేష్, నాగం గిరి, పిల్లి శివ, మోహన్ సాయి, కమ్మ సాయి, చంటి, కార్తీక్ తదితర నేతలు ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సత్య నారాయణ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దేవులపల్లి సత్యనారాయణ గౌడ్.... దేవుడి ఆశీస్సులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజకీయాల్లో మరింతగా రాణించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. దేవుడు ప్రకాష్ గౌడ్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## నాణ్యమైన సరుకులను వినియోగదారులకు అందించాలి

**పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మే 5 ( నగరనిజం ) : నాణ్యమైన సరుకులను వినియోగదారులకు అందించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజా కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి సూచించారట. మంగళవారం జీహెచ్ఎంసీ 52వ డివిజన్ పరిధిలోని పెద్ద అంబర్పేట్ పసుమాముల రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధివినాయక కిరాణా జనరల్ స్టోర్, వాటర్ ప్లాంట్ ను తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని వ్యాపార రంగాలలో రాణించాలని తెలిపారు. నాణ్యమైన కిరాణం సరుకులను వినియోగదారులకు అందించి, వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. కిరాణా దుకాణం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చుట్టూ ప్రక్కల కాలనీల వాసులు కిరాణా దుకాణంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాటర్ ప్లాంట్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కిరాణా జనరల్ స్టోర్స్ నిర్వాహకులు తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిరాణా దుకాణం నిర్వాహకులు వినయ్, సైదులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రబీ ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష
## అధికారులకు మంత్రి ఆదేశాలు



జగిత్యాల్ మే 05 (నగర నిజం) జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని కొనుగోలు పురోగతిని పరిశీలించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ లత, అదనపు ఎస్పీతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైస్ మిల్లర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో రబీ సీజన్‌లో భారీగా ధాన్యం దిగుబడులు వచ్చినందున ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ షరతుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, ఇకపై కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులను మిల్లర్ల వద్దకు వెళ్లమని చెప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. హమాలీల కొరతను అధిగమించేందుకు మిల్లర్లు అదనపు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ సమస్యలను వెంటనే పరిష్కరించి, తూకం వేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసులు చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. వర్షాలు వచ్చే అవకాశాల నేపథ్యంలో కొనుగోళ్లను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు.

## వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి**

**త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం**

**డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం :(నగర నిజం బ్యూరో) మే-05:వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.

ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమరేందర్



ఇబ్రహీంపట్నం, మే 5 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రానికి చెందిన మాచర్ల అమరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నియామకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల అమరేందర్ మాట్లాడుతూ... యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా యూత్ కాంగ్రెస్ కు సేవలు అందిస్తానని తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పటిష్ఠం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తానని చెప్పారు. యూత్ కాంగ్రెస్ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ పెద్దలకు ఆయన ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేశారు.

నగరనిజం

6 బుధవారం,మే,2026

# కో-ఆప్షన్ సభ్యత్వంపై నారాబోయిన సరిత శ్రీనివాస్ ఆవేదన

**బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం**



నగర నిజం మే 5 సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యత్వం విషయంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు నారాబోయిన సరిత శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2001 సంవత్సరం నుండి బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరినా టికెట్ రాకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇద్దరు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే కో ఆప్షన్ మెంబర్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ మాట నమ్మి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి గడపగడపకు తిరిగి కృషి చేశానన్నారు. రెండో వార్డు అభ్యర్థి విజయానికి తన శ్రమ కారణమైందని, మొదటి వార్డు అభ్యర్థి ఓటమికి పార్టీ నాయకుల అంతర్గత విభేదాలే కారణమని ఆరోపించారు.ఎన్నికల అనంతరం కో ఆప్షన్ సభ్యత్వం ఇస్తామని చెప్పి చివరికి మాట తప్పారని ఆయన విమర్శించారు. కో ఆప్షన్ పదవి విషయమై కౌన్సిలర్లు, స్థానిక ఎమ్మెల్యే, బొల్లారం బాల్ రెడ్డి, శంబిపూర్ రాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తదితరులను పలుమార్లు కలిసినప్పుడు తనకే పదవి ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఈ నెల 30వ తేదీన తన పేరును తిరస్కరించారనే సమాచారం రావడంతో పెద్దలను అడిగితే ఇంకా తనకే అవకాశం ఉందని చెప్పారని తెలిపారు.అయితే మంగళవారం జరిగిన పరిణామాల్లో కో ఆప్షన్ సభ్యత్వాన్ని పులిగిల్ల లక్ష్మి ప్రకాష్ చారికి కట్టబెట్టారని, మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల్లో మద్దతుగా పనిచేయలేదని ఆరోపించారు. అలాంటి వారికి పదవి ఇవ్వడం బాధాకరమని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిని, అయ్యప్ప మాలలో ఉన్న సమయంలో జైలుకు వెళ్లిన తనలాంటి ఉద్యమ నాయకుడికి అన్యాయం చేయడం బాధ కలిగించిందని నారాబోయిన సరిత శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 226 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నగర నిజం మే 05 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందిస్తూ పూర్తి పారదర్శక పాలన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రాపురం, పటాన్చెరు, అమీన్పూర్ రెవెన్యూ మండలాల పరిధిలోని 226 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని విప్లవాత్మక పథకాన్ని పెట్టారని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**పూర్తిబీఆర్ఎస్ మద్దతు అభ్యర్థుల విజయం**




నగర నిజం మే 05 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో కో–ఆప్షన్ సభ్యుల ఎన్నికలు మంగళవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు విజయం సాధించారు.జనరల్ మహిళ కోటాలో పులిగిల్ల లక్ష్మీ ప్రకాశ్ ఎన్నిక కాగా, జనరల్ పురుషుల కోటాలో ఎం. రవీందర్ విజయం సాధించారు. అలాగే మైనారిటీ మహిళ కోటాలో రైస ఖాతూన్, మైనారిటీ పురుషుల కోటాలో ఎం.ఏ. సమీర్ ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియను అధికారులు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కో–ఆప్షన్ సభ్యులకు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# రాజకీయ అధికారమే లక్ష్యంగా బీసీల రాజకీయ పోరాటం



**రాజకీయ అధికారమే లక్ష్యంగా బీసీల రాజకీయ పోరాటం**
**తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీసీనే సీఎం చేసుకుందాం**
**ఇప్పుడున్న పార్టీలన్నీ అగ్రకులాలకు కొమ్ముగాసేవే**
**జూన్ రెండో వారంలో లక్షలాది మందితో బీసీ విద్యార్థి యుద్ధభేరి సభ**
**జులై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ**
**ఆగస్టు 7న బెంగళూరులో ఓబీసీ జాతీయ మహాసభ**
**సెప్టెంబర్ నుండ నవంబర్ వరకు మూడు నెలలు రాష్ట్రవ్యాప్తంగా బీసీల రథయాత్ర**
**డిసెంబర్ లో లక్షలాది మందితో పెరేడ్ గ్రౌండ్ లో బీసీల రాజకీయ శంఖారావశీ బహిరంగ సభ**
**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**
**కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీ వ్యతిరేక పార్టీలే**
**ఏ పార్టీ బీసీని సీఎం చేస్తామని, జనాభా దామాషా ప్రకారం వాటా ఇస్తామని అనడం లేదు**
**మేక తోలు కప్పుకున్న తోడేళ్లు కొత్త నినాదంతో కొత్త పార్టీతో వస్తున్నరు**
**బీసీలు వారినీ నమ్మి మోసపోవద్దు,**
**అగ్రకులాలు పెట్టే పార్టీలలో బీసీలకు న్యాయం జరుగదు**
**బిసి కులసంఘాల జేఏసీ చెర్మెన్ కుండారపు గణేశా చారి**

హైద్రాబాద్ మే 5:దేశవ్యాప్తంగా శరవేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు బీసీలకు అనుకూలంగా ఉన్నాయని, నేపాల్ లో జెన్ జీ ఉద్యమం, తమిళనాడులో టీవీకే పార్టీలు అధికారంలోకి దూసుకొచ్చాయని ఇలాంటి తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా మెజార్టీ ప్రజలైన బీసీ లు రాజ్యాధికారం కైవస్ చేసుకోవడం ఇదే తరహాలో పోరాడితే 2029 లో రాజకీయ అధికారం దక్కడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు, అన్ని జిల్లాల నుండి బిసి సంక్షేమ సంఘం నేతలు, విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ,ఉపాధ్యాయ, ఆర్టీసి ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.అనంతరం గణేశా చారి మాస్లడుతూ ప్రస్తుతం తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలు అయినా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మూడు కూడా సామాజిక న్యాయం పాటించడం లేదని, మెజార్టీ ప్రజలైన బీసీలకు ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం లేదు, జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు, ఈ పార్టీలు ఒకవైపు అన్యాయం చేస్తుంటే ఇంకొక వైపు మేక తోలు కప్పుకున్న తోడేళ్ల మందలు కొత్త పార్టీతో బయలుదేరి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని, అగ్రకుల రాజకీయ పార్టీలు చేరి బీసీలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు అగ్రకులాల పార్టీలో ఎన్నటికీ బీసీలకు న్యాయం జరగదని, అగ్రకుల రాజకీయ పార్టీలు సామాజిక న్యాయాన్ని సమాధి చేశాయని ఆయన మండిపడ్డారు బీసీ ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమంగా ముందుకు తీసుకు వెళ్తామని, అందుకు బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయ నిర్మాణం చేపడతామని గణేష్ చారి తెలిపారు అందులో భాగంగానే జూన్ రెండో వారంలో లక్షలాదిమందితో బీసీ విద్యార్థి రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తామని, జులై 12 న బీసీల రాజకీయ ప్లీనరని నిర్వహిస్తామని, ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభసెప్టెంబర్ మొదటి వారం నుండి నవంబర్ చివరి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రథయాత్ర నిర్వహిస్తామని డిసెంబర్ నెలలో లక్షలాది మందితో హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో బీసీల రాజకీయ శంఖారావం బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు ఈ సమావేశం లోబ్గూడూరు భాస్కర్, కొన్నే శంకర్ గౌడ్, ఇంద్రం రజక, నాగరాజ్, మధు యాదవ్,అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా బీజేపీ విజయోత్సవాలు

**మూడు రాష్ట్రాల్లో విజయంపై సంబరాలు**



నగరనిజం పటాన్చెరు, మే 05: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని జాతీయ రహదారి వద్ద భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాలలో బీజేపీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ఈ సంబరాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు.సమీపంలోని దుకాణదారులకు కూడా స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు మరోసారి బీజేపీపై విశ్వాసం ఉంచారని అన్నారు. మూడు రాష్ట్రాల్లో సాధించిన విజయం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.



# జువ్వాడి భవన్‌లో సీట్ల పంపిణీ

కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం - కోరుట్లలో సంబరాలు



కోరుట్ల మే 05 (నగర నిజం) కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కొరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరింగ్ రావు ఆదేశాల మేరకు స్థానిక జువ్వాడి భవన్‌లో స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతు శేఖర్. కొంద్ర అరుణ్ భూమేష్ ,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేరళలో కాంగ్రెస్ విజయం దేశవ్యాప్తంగా పార్టీకి ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు.

## అంగారక సంకష్టహర చతుర్దశి సందర్భంగా శ్రీ సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు

**భక్తులతో కిటకిటలాడిన రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం**



నగర నిజం పటాన్చెరు, మే 05: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో అంగారక సంకష్టహర చతుర్దశి మరియు మంగళవారం సందర్భంగా శ్రీ సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, సింధూర వరణం నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అధికారులు, రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంగారక సంకష్టహర చతుర్దశి సందర్భంగా శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ సిద్ధి గణపతిని దర్శించుకున్నారు. సుమారు 30 వేల నుంచి 50 వేల వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయకు ఎంపికైన ఆర్యన్

ఇబ్రహీంపట్నం, మే 5 ( నగరనిజం ) : జవహర్ లాల్ నవోదయ విద్యాలయానికి యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మడ్డి ఆర్యన్ అనే విద్యార్థి ఎన్నికయ్యారు. నవోదయ విద్యాలయ సమితి రెండో విడత ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. రెండో విడత ఎంపికలో భాగంగా ఆర్యన్ నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నవోదయ పాఠశాలకు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైన ఆర్యన్ పలువురు అభినందించారు.

## హమీదుల్లానగర్‌లో చెరువు కబ్జా

**శంషాబాద్ ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్,గ్రామస్తులు**







రాజేంద్రనగర్, మే 5 (నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని హమీదుల్లా నగర్ వద్ద అక్రమంగా చెరువును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ తో పాటు పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు వారు ఈ వ్యవహారంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శంషాబాద్ మండలం లోని హమీదుల్లా నగర్ వద్ద సర్వేనెంబర్ 149 లో చెరువు ఉన్నట్లు మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ తో పాటు గ్రామస్తులు ఎం కుమార్ యాదవ్, ఎం శేఖర్, రమేష్ ఎమ్మార్వోకు వివరించారు. అయితే కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో చెరువు సరిహద్దుల్లో మట్టిని పోస్తూ కబ్జా చేస్తున్నారని వారు ఎమ్మార్వో రవీందర్ దత్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే అధికారులు స్పందించి చెరువును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వట్టెల సతీష్ యాదవ్ తో పాటు గ్రామస్తులు ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తక్షణమే చెరువు విస్తీర్ణాన్ని సర్వే నిర్వహించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని వారు ఎమ్మార్వో రవీందర్ దత్ కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్.... విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గ్రామాలలో దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం



మొయినాబాద్, మే 5 (నగర నిజం): భక్తిభావన కలిగి ప్రజలు ఉన్నప్పుడే ధ్యానంతో క్రమశిక్షణతో ఆరోగ్యంగా ఉంటారని కేతిరెడ్డిపల్లి గ్రామ వంచాయతీ వార్డు సభ్యులు రేనెట్ల సుధాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల వరిధిలోని కేతిరెడ్డివల్లి గ్రామ వంచాయతీ అనుబంధ గ్రామమైన చాకలిగూడలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నూతన దేవాలయానికి ఆర్థిక సహాయంగా 55 వేలు వార్డు సభ్యులు సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులు మాధవ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్లు తమ తండ్రి సంగమయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మండల రైతు సంఘం నాయకులు రేనెట్ల సంగమయ్యగౌడ్ మాట్లాడుతూ చాకలిగూడలో శివాలయ నిర్మాణం గ్రామస్తులందరికి ఎంతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అందరి సహకారం దేవాలయ నిర్మాణానికి ఎంతో ఆదర్శమని తెలిపారు. అందరి కృషి ఉంటే ఆదర్శంగా దేవాలయంతో పాటు చాకలిగూడ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాకలిగూడ గ్రామస్తులు రెనెట్లా రాజుగౌడ్, వెంకటేష్, లక్ష్మయ్య, రమేష్, కుమార్, చిన్న మల్లేష్, రజనీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి, చంద్రయ్య, పెంటయ్యగౌడ్, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వన పంటలపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు





**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం**

**ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

మే 5,(నగరనిజం ప్రతినిధి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాల నియోజకవర్గ సభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలపై వారికి సరైన అవగాహన కల్పించే విధంగా,ప్రతి రైతు పంట మార్పిడికి ముందుకు రావాలని,ఏ పంటలు వేస్తే లాభాలు వస్తాయో శాస్త్రవేత్తలతో పాటు జిల్లా హార్టికల్చర్,అగ్రికల్చర్ అధికారులతో వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. కమర్షియల్ క్రాప్స్ వేయడం వల్ల రైతులకు లాభాలు చేకూరుతాయని తెలిపారు. ఆ దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. వేసిన పంటనే మళ్ళీ వేస్తే నేల సారవంతం కోల్పోతుందని అందుచే పంట మార్పిడి చేయాలని,నేల స్వభావాన్ని బట్టి ఏ నెలలో ఏ పంటలు వేస్తే లాభాలు వస్తాయో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఆయిల్ పామ్ పంటలు,పప్పు దినుసులు,కూరగాయలు తదితర పంటలు మార్పిడి చేస్తూ పండించాలని రైతులను కోరారు. రైతులు పండించిన పంటలు చివరి గింజ వరకు ప్రభుత్వం రైతుల నుండి కొని బోనస్ కూడా అందజేస్తుందని,రైతులెవ్వరు అధైర్య పడొద్దని ఈ సందర్భంగా తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక రైతు బిడ్డ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి,వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప,జిల్లా ఉద్యాన అధికారి కే.వేణుగోపాల్,రాష్ట్రస్థాయి స్పెషల్ ఆఫీసర్ ఏ.ప్రేమ్ సింగ్,ఆర్టికల్చర్ ఆఫీసర్ కే.శృతి,ఇంచార్జ్ వ్యవసాయ సంచాలకులు రాజేందర్ అగర్వాల్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ టి.బేబీ రాణి, కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ ఆర్టికల్చర్ యూనివర్సిటీ ఎం.జయలక్ష్మి మరియు నియోజకవర్గంలోని ఆర్టికల్చర్ అధికారులు,ఏఈఓ లు హెచ్ఈఓ లు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సంస్థ మైనార్టీ వర్గానికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం చట్ట రిత్యా నేరం,అప్రజాస్వామికం

**పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు**

**నిజమైన, అర్హులైన పేద ప్రజలను గుర్తించి.. వారికే కేటాయించాలి..**

**కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన తాండూర్ బిజెపి నాయకులు..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 5::వికారాబాద్ జిల్లా తాండూరు లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయమైఓ ప్రైవేట్ సంస్థకు ప్రత్యేకంగా మైనార్టీ వర్గానికి ఇవ్వడంచట్టరిత్యా నేరం అని, అప్రజాస్వామికమని ఆ సంస్థపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తాండూర్ బిజెపి నాయకులు వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. డబల్ బెడ్ రూమ్ విషయంలో పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు. నిజమైన, అర్హులైన పేద ప్రజలను గుర్తించి.. వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకే వర్గానికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం పట్ల ప్రజలందరూ అయోమయానికి గురవుతున్నారని..,ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాహూ శ్రీలత, జిల్లా దిశా మెంబర్ అంతారం లలిత, తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్, 28వ వార్డు కౌన్సిలర్ నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, 33వ వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డా. చింతకుంట కిరణ్ కుమార్‌కు “బాలసాహితీ మిత్ర” పురస్కారం ప్రధానం



వనపర్తి జిల్లా: నగర నిజం మే 5 పానగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ గత పది సంవత్సరాలుగా బాల సాహిత్యంలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో “బాల సాహితి మిత్ర” పురస్కారం ప్రదానం చేసినట్టు తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన బాల సాహిత్య సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాంతా బయోటెక్ అధినేత పద్మభూషణ్ డాక్టర్ కె.వి వరప్రసాద్ రెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు కె.వి రమణాచారి ఐఏఎస్ ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. పిల్లలలో రచనా వ్యాసంగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి చేస్తూ ఇప్పటికే ఐదు కవితా సంపుటాలు, ఒక కథా సంపుటితో పాటు బాల సాహిత్య విస్తృతికి విశేష కృషి చేస్తున్నాడని కొనియాడారు. ఒకవైపు సోషల్ మీడియా ప్రభావం, సమాజంలో రోజురోజుకు పెచ్చు మీరుతున్న నేర సంస్కృతి వంటి ప్రతికూల పరిస్థితుల మధ్య సైతం విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందిస్తూ వివిధ సాహిత్య రూపాలైన కవిత, కథ, ఉత్తరాల ద్వారా పిల్లలకు అధ్యయనం పట్ల ఆసక్తి కలిగించడంలో తనదైన శైలిలో సాహిత్య సృజన చేస్తున్నారని అన్నారు. కవిగా, రచయితగా, మోటివేటర్ గా, బాల సాహితి వేత్తగా విభిన్న రంగాలలో కిరణ్ కుమార్ చేస్తున్న కృషిని గుర్తించిన తెలంగాణ సారస్వత పరిషత్ బాలసాహితీ మిత్ర పురస్కారాన్ని ప్రధానం చేయడం ఆయన కృషికి దక్కిన గౌరవంగా అభినందించారు. ఇటీవల కిరణ్ కుమార్ స్వీయ రచన “ప్రియమైన యువన్ కు “విశేష ప్రజాధరణ పొందడంతో పాటు ఉత్తరాలు కనుమరుగవుతున్న ప్రస్తుత కాలంలో 100 ఉత్తరాలతో కూడిన పుస్తకాన్ని ప్రచురించి తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, జుర్రు చెన్నయ్య, బాలసాహితీవేత్తలు వి. ఆర్ శర్మ, గరిపెల్లి అశోక్, 33 జిల్లాలకు చెందిన బాల సాహితీవేత్తలు పాల్గొన్నారు.౦



# బెంగాల్లో కమలం వికసించింది బిజెపి కార్యకర్తల కష్టపలం ఫలించింది



**బిజెపి ఇన్చార్జి 8వ వార్డు కాడ మంచి శివ**

**వనపర్తి జిల్లా: నగర నిజం మే 5 ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో బెంగాల్లో రాక్షస రాజ్యం బానిసత్వం. హిందువులకు మరియు హిందూ మహిళలకు రక్షణ లేని పరిపాలన విసుగు చెందిన హిందువులు ఏకధాటిగా వారి పరీపాలను అంతం. మోందించారు .. బెంగాల్లో ఎట్టకేలకు కాషాయం జెండా ఎగర వేసి.. చూపించిన. బిజెపి కార్యకర్తలకు రాష్ట్ర నాయకులకు. ఢిల్లీ ఆగ్రా నాయకులకు. ప్రత్యేక ధన్యవాదాలు.కడ మంచి శివ. 8వ వార్డు బీజేపీ ఇన్చార్జ్ ఆనంద వ్యక్తం చేశారు.**

# వనపర్తిలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అందరు సహకరించాలి

**నిబంధనలు పాటించకపోతే ఎంతటి వారినైనా చర్యలు తప్పవు**

**జిల్లా అదనపు ఎస్పీ: రాజేష్ మీనా ఐపిఎస్**





వనపర్తి జిల్లా: నగర నిజం మే-05 మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా బ్లూసి హోటల్ ముందు వాహనాలు రోడ్డు మీద పార్కింగ్, షాపులు బోర్డులు పెట్టి ఆక్రమణలు చేసి రాకపోకలకు అంతరాయం కలుగజేస్తున్న షాపుల యాజనులకు, వాహనదారులకు అదనపు ఎస్పీ రాజేష్ రాజేష్ మీనా, ఐపీఎస్.వనపర్తి డిఎస్పీ, గిరిబాబు తో కలిసి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు అందరి సొత్తు ఒక్కరి సౌలభ్యం కోసం ఇతరులకు ఇబ్బంది కలిగించరాదు. షాపుల ముందు వస్తువులు పెట్టడం, రోడ్డు ఆక్రమించడం వల్ల ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతాయి అనవసర పార్కింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి తప్పులు ప్రమాదాలకు దారితీస్తాయి. పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలి వారు కూడా సురక్షితంగా ప్రయాణించాలని ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు కలిసి సహకరిస్తేనే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యం. భద్రతే లక్ష్యం నియమాలే రక్షణ” అనే భావనతో ముందుకు సాగాలని. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠిన తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల బహిరంగ వేలం రూ.15 లక్షలకు దక్కించుకున్న తాండూరు వ్యాపారి

**ఏడు రోజుల్లోపు డబ్బులు చెల్లించాలి**

**డబ్బులు చెల్లించనిచో వేలం రద్దు చేయబడుతుందని**

**మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 5:::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం రెండవసారి చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల బహిరంగ వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ వేలంలో కైఫ్ రియాన్, ఏజాజ్ ల మధ్యన పోటాపోటీగా వేలంపాట కొనసాగింది. చివరకు రూ.15 లక్షలకు తాండూర్ ప్రాంతానికి చెందిన వ్యాపారి కైఫ్ రియాన్ వేలాన్ని దక్కించుకున్నారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వేలం దక్కించుకున్న వ్యాపారి ఏడు రోజుల్లోపు నిబంధన మేరకు డబ్బులు చెల్లించాలని, లేనిచో వేలం రద్దు చేయబడుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ నీరజ, మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి , మేనేజర్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని

**జిల్లా కలెక్టర్: ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 5 మంగళవారం నాడు కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి భూభారతి పెండింగ్ అప్లికేషన్లు సహ సాదాబైనామ అప్లికేషన్ల అంశంపై అన్ని మండలాలు తహసిల్దార్లు ఇతర రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైల్స్ ను కలెక్టర్ లాగిన్ కు పంపడంతో పాటు వాటి యొక్క ఫిజికల్ ఫైల్స్ కూడా పంపాలని సూచించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను జీ ఓ 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించి అన్ని మండలాల్లో తహసిల్దార్ ల వద్ద ప్రత్యేకంగా జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు. జిల్లాలోని 472 డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి సంబంధిత అధికారులు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ పీడీ విటోభా, అన్ని మండలాల తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఎస్పీనీ మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 5)నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ గిరిబాబుని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సోమవారం నాడు డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకంటేష్ సాగర్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “రైతు ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలి వెయిటింగ్ ఛార్జీలు రద్దు చేయాలి”



వలిగొండ, మే 5 ( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఐకెపి, పిఎసిఎస్సి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని, రైతులపై వెయిటింగ్ ఛార్జీలు వేయకూడదని నాయకులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. మిల్లర్లతో కుమ్మక్కై తేమ, తరుగు పేర్లతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. లారీల అన్లోడింగ్ ఆలస్యం కారణంగా డ్రైవర్లు రైతుల వద్ద వెయిటింగ్ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని అన్నారు. మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, టెంట్లు, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని, వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించేందుకు టార్పాలిన్ కవర్లు పంపిణీ చేయాలని అధికారులను కోరారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే గ్రామాల వారీగా ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇక స్థానిక ఎమ్మెల్యే పై కూడా నాయకులు విమర్శలు గుప్పించారు. మండలంలో పర్యటనలు చేయకుండా మీడియా ముందు మాత్రమే కొనుగోళ్లు జరుగుతున్నాయని చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కందుల తానేష్ గౌడ్, మంద నరసింహా ముదిరాజ్ తదితరులు, మండల పదాధికారులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

6 బుధవారం,మే,2026

# ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాల జోరు..
# కుర్చీలకే పరిమితమైన మున్సిపల్ అధికారులు!

### జీ2 అనుమతులతో జీ5 కట్టడాలు.. కళ్లున్నా చూడని టౌన్ ప్లానింగ్ విభాగం









సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఇంద్రేశం: సంగారెడ్డి జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంద్రేశం మున్సిపాలిటీ ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. నిబంధనలు గాలికి వదిలేసి, అనుమతులు లేని కట్టడాలు ఆకాశాన్ని తాకుతున్నా పట్టించుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయిలో అక్రమాలు కళ్లకు కనిపిస్తున్నా, అధికారులు మాత్రం తమ ఏసీ గదులకే పరిమితమై ఫైళ్లకే మొగ్గు చూపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ చట్టాలు పకడ్బందీగా అమలు కావాల్సిన చోట అధికారుల ఉదాసీనత రియల్ మాఫియాకు వరంగా మారింది. ముఖ్యంగా నిబంధనల ఉల్లంఘన ఇక్కడ పరాకాష్టకు చేరింది. కేవలం రెండు అంతస్తుల (జీ2) అనుమతులు పొంది, ఏకంగా ఐదు అంతస్తుల (జీ5) భారీ భవనాలను యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. అనుమతికి, నిర్మాణానికి ఎక్కడా పొంతన లేకపోయినా, సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు.మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా సెట్ బ్యాక్స్ లేని భవనాలు, ఎఫ్.ఎస్.ఐ నిబంధనల ఉల్లంఘనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నివాస ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు వెలుస్తున్నా, రోడ్లను ఆక్రమించి ప్రహరీ గోడలు కడుతున్నా పర్యవేక్షించాల్సిన యంత్రాంగం నిద్రలో మునిగిపోయింది. అక్రమ నిర్మాణాలపై స్థానికులు రాతపూర్వక ఫిర్యాదులు చేసినా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతోంది. కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మొక్కుబడిగా నోటీసులు జారీ చేసి, తమ బాధ్యత తీరిపోయిందన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. నోటీసులు అందుకున్న నిర్మాణదారులు ఏమాత్రం భయం లేకుండా పనులను వేగవంతం చేస్తుంటే, టౌన్ ప్లానింగ్ విభాగం ఏ చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆకాశమే హద్దుగా అంతస్తులు పెరుగుతున్నా, అధికారులు మాత్రం కార్యాలయాల్లోని తమ కుర్చీలకే పరిమితం కావడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది.జిల్లా కలెక్టర్ అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగా ఉండాలని, ఎక్కడికక్కడ కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించినా, ఇంద్రేశంలో మాత్రం ఆ ఆదేశాలు బుట్టదాఖలవుతున్నాయి. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే స్థానిక మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా, సోషల్ మీడియాలో నిరసనలు వ్యక్తమవుతున్నా అధికారుల్లో చలనం రాకపోవడం గమనార్హం. కేవలం కార్యాలయాలకే పరిమితమై, కాగితాలపై నివేదికలు సిద్ధం చేస్తూ కాలక్షేపం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఈ అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ అండదండలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో ఇంద్రేశం ప్రాంతం ట్రాఫిక్ సమస్యలతో, ఇరుకైన సందులతో ఒక మురికివాడగా మారే ప్రమాదం ఉందని పట్టణ ప్రణాళిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ కట్టడాలను వెంటనే నేలమట్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అక్రమ నిర్మాణాల జోరు ఇలాగే కొనసాగితే, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంది.

# శంషాబాద్ ఆర్కాన్ ఆసుపత్రి వద్ద
# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

### మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన ఆర్.జి.ఐ.ఏ పోలీసులు



రాజేంద్రనగర్, మే 5 (నగరనిజం ప్రతినిధి) గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ మధురా నగర్ లోని ఆర్ఖాన్ ఆసుపత్రి సమీపంలో మహిళ కుళ్లిపోయిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు మంగళవారం సాయంత్రం ప్రకటించారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసుల కథనం ప్రకారం.... గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఆర్ఖాన్ ప్రైవేట్ ఆసుపత్రి సమీపంలో ఓ గుర్తు తెలియని మహిళ కుళ్ళిపోయిన మృతదేహం పడి ఉన్నట్లుగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు....మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేని రీతిలో కుళ్లిపోయినట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మహిళ వయసు 40-45 మధ్యలో ఉంటుందని ఆయన మీడియాకు వివరించారు. మృతురాలికి సంబంధించి ఎవరైనా బంధువులు ఉంటే శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ లో 9666712683 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ ఆధ్వర్యంలో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి ప్రకటించారు.

# అవధాన రంగంలో సరికొత్త ధృవతార
# 16 ఏళ్ల ప్రాయంలోనే
# 'అష్టావధాన అష్టధృతి' దిగ్విజయవంతం

నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 5::అవధాన కళలో అద్భుతం ఆవిష్కృతమైంది. వికారాబాద్ జిల్లా తాండూర్ మల్ రెడ్డి పల్లికి చెందిన సువర్ణ ప్రదీప్ దంపతుల కుమారుడు ధీరజ్ కేవలం 16 ఏళ్ల వయసులో అసాధా రణమైన ధారణా శక్తితో, అనన్యమైన పాండిత్యంతో మొట్టమొదటి సారిగా అష్టావధానం చేసి అందరినీ అబ్బురపరిచారు.ఈ యువ అవధాని. విజయవాడలో ఇంద్రకీలాద్రి పై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధి.అష్టావధానం (పూరణ మరియు ధారణ). సమయం: 1 గంట 8 నిమిషాల 12 సెకన్లలో అవధానాన్ని పూర్తి చేసి రికార్డు సృష్టించారు ధీరజ్. బిరుదు: వీరి ప్రతిభకు గుర్తింపుగా "అష్టావధాన అష్టధృతి" అనే బిరుదు, "అష్టావధాన స్మారక పత్రం" కైవసం చేసుకున్నారు.గౌరవ పురస్కారం:ఇంద్రకీలాద్రి దేవాలయ ప్రధాన పురోహితుల వారి శుభాశీస్సులతో, వారి అమృత హస్తాల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు చమత్కా రంతో, పాండిత్యంతో సమాధానాలిస్తూ చూపరు లను మైమరిపించారు. ఈ సందర్భంగా యువ అవధాని ధీరజ్ కి అవధాన కళా పరిషత్, విజయవాడ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో కుట్ర...

### కాంగ్రెస్ పాలనలో అక్రమాల జాతర
### మున్సిపల్ కౌన్సిలర్ సురేష్ నాయక్ ఆగ్రహం




నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 5::వికారాబాద్ జిల్లా తాండూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో కుట్ర దాగి ఉందని మున్సిపల్ కౌన్సిలర్ సురేష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు సభలో రైతులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు..? కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే ఆ సభలో ఉన్నారని పేర్కొన్నారు. మరోవైపు తాండూర్ లో ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణా, తదితర రవాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నా.. పట్టించుకునే నాథులే లేకుండా పోయారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లను లాటరీ ద్వారా జి ఎమ్ కే ట్రస్ట్ ఓ ప్రయివేట్ సంస్థ ఇవ్వడం ఏమిటని.. ఇందులో ఆ సంస్థ కుట్ర దాగి ఉందన్నారు. ఇచ్చిన ఇండ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రానున్నది రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని.. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మళ్ళీ తాండూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది.. మంత్రి పదవి అధిరోహిస్తారని ఈ సందర్భంగా సురేష్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

# సాహెబ్ నగర్ ఆంజనేయస్వామి
# జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు

### భక్తుల రద్దీతో కళకళలాడిన జాతర ప్రాంగణం -- మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్, మే 5 (నగర నిజం): సాహెబ్ నగర్‌లో శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి జాతర సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. జాతర వేళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బి.యన్. రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన జిహెచ్‌ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరను ప్రతి ఏడాది ఇలాగే భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం లభించాలని ఆకాంక్షించారు. జాతర నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా శ్రమిస్తున్నారని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిన్న యాదవ్, బీజేవైఎం అధ్యక్షుడు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పర్యటన ఏర్పాట్లపై జిల్లా
# ఇంచార్జీ కలెక్టర్ కఠిన ఆదేశాలు

### ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలి -- అధికారులకు సూచనలు



రంగారెడ్డి, మే 5 (నగర నిజం): ఈనెల 10వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టవలసిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ప్రతి శాఖ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని తెలిపారు. ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని ఏర్పాట్లు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రత్యేకంగా భద్రత, విద్యుత్, రవాణా, ఆహార భద్రత తదితర అంశాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, పోలీస్, విద్యుత్, రవాణా, ఫుడ్ సేఫ్టీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం



## భవాని నగర్‌లో 'కొండమ్మ టిఫిన్ సెంటర్' ఫుడ్ ట్రక్ ఘన ప్రారంభం

**తక్కువ ధరల్లో నాణ్యమైన రుచికరమైన అల్పాహారం లభ్యం**
**బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి**



ఎల్బీనగర్, మే 5 (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహరి, సింహాద్రి ఆధ్వర్యంలోని "కొండమ్మ టిఫిన్ సెంటర్" ఫుడ్ ట్రక్‌ను బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ ధరల్లో నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం అందించడమే ఈ టిఫిన్ సెంటర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఇది ఒక మంచి ప్రయత్నమని పేర్కొన్నారు. ఫుడ్ ట్రక్ ప్రారంభంతో భవాని నగర్ ప్రాంత ప్రజలకు సౌకర్యవంతంగా అల్పాహారం అందుబాటులోకి వచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుజాతమ్మ, ప్రసాద్, సాయి ప్రశాంత్, చింటు, గణేష్ నవీన్, సాజిద్, నవీన్, సన్నీ, అంజి, సాంబ, పులి కిరణ్, నరేష్, శ్రీధర్, డేవిడ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.





## ఈదొల్ల స్వామి వాణి పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న కాలనీ వాసులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,5,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కు చెందిన ఈదొల్ల స్వామి వాణి పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన 5వ వార్డు కాలనీవాసులు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని, మరిన్ని పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సాయిలు, నర్సి మల్లేశం, దుర్గి చెక్పోస్ట్ రాజు, దుర్గి స్వామి, సోమ్ యాదగిరి, సోమ్ నరేష్, రాజ శ్రీను, సోమ్ ప్రశాంత్, డాకని స్వామి, ఈదొల్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సోమ్ యాదగిరి సోనీ పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న కాలనీ వాసులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,5,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు చెందిన సోమ్ యాదగిరి సోనీ పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన 5వ వార్డుకు చెందిన కాలనీవాసులు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని, మరిన్ని పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సాయిలు,దుర్గి చెక్పోస్ట్ రాజు, దుర్గి స్వామి, సోమ్ రాజు , రాజి శ్రీను, సోమ్ ప్రశాంత్, సోమ్ కుమార్,ఈదొల్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

